# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 244 | వరంగల్ | శుక్రవారం, 26 జూన్ 2026 | పేజీలు : 02


# వెట కార్యక్రమం సక్సెస్ఫుల్ అయింది

- సహకరించిన వారికి కృతజ్ఞతలు
- ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకులు ఝాన్సీ రెడ్డి




**హైదరాబాద్ పాలకుర్తి వాణి :** మహిళలను చులకనగా చూసే పరిస్థితులు ఉండడం దురదృష్టకరమని ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపకులు, చైర్ పర్సన్ ఝాన్సీ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు జీవితంలో అనేక సమస్యలు, అవరోధాలు వస్తుంటాయని, అయినా అన్నింటినీ ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ఆర్థిక స్వేచ్ఛ సాధించాలని ఝాన్సమ్మ పిలుపునిచ్చారు. ఆర్థిక సాధికారత సాధించి ఇతరులపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించాలన్నారు. తాను వివాహమైన తొలినాళ్లలో ఇంట్లో సమయం వృథా చేయకుండా స్థిరాస్థి రంగంలోకి దిగినట్లు తెలిపారు. అనంతరం ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ స్థాపించి అటు అమెరికాలోని తెలుగు మహిళలతో పాటు తెలంగాణలోని మహిళాభ్యున్నతి, ఆర్థిక సాధికారతకు అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. అనంతరం 2023లో రాజకీయాల్లోకి అడుగుపెట్టానని గుర్తుచేశారు. మహిళలు తాము సాధికారత సాధిస్తే మరో పది మందిని చైతన్యం చేయగలరని పేర్కొన్నారు. తోటి మహిళల్లో మార్పు తీసుకురావడానికి ప్రతి మహిళా కృషిచేయాలని కోరారు. వెట విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



పాలకుర్తి వాణి | 2

epaper.palakurthivani.com

మన పల్లె.. మన ముచ్చట్లు | శుక్రవారం, 26 జూన్ 2026



# నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండలం గబ్బేట గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లను గ్రామస్తులు, లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటనుండి స్టేషన్ఘనపూర్ నియోజకవర్గం లో నియోజకవర్గంలో గ్రామల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల అవసరాల మేరకు పని చేస్తున్న అన్నారు.గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి ఎం చేశాడో ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోలేదని, దళిత బందు పథకాన్ని కూడా అమ్ముకున్న వ్యక్తి గత ఎమ్మెల్యే అని ఆరోపించారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న పెద్దలు దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు. కడియం శ్రీహరి ఏనాడూ అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. పని చేయని వారిని, పని చేసే వారిని ఒకే రకంగా చూడవద్దని ప్రజలను కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలనే ఏకైక సంకల్పంతో పని చేస్తున్నాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూటికంటి ఉపేంద్ర అనిల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు పట్టణ అధ్యక్షుడిగా సంపత్ రావు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మున్నూరు కాపు పటేల్ సంఘం పాలకుర్తి పట్టణ అధ్యక్షుడిగా పడకంటి సంపత్ రావు పటేల్ ను నియమించినట్టు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా నియమించిన సంపత్ రావు పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సంఘం మండల అధ్యక్షుడు రాగం కొమురెల్లి పటేల్, వీరమల్ల రాజు పటేల్, సూతూరి శ్రీనివాస్ పటేల్, పూజారి బుచ్చయ్య పటేల్, వీరమల్ల బాబాయ్ పటేల్, పాల్గొన్నారు.



## ఉపాధి పథకం ద్వారా

# పశువుల కొట్టం మంజూరు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కింద పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో కమ్మగాని కుమార్‌కు పశువుల కొట్టం నిర్మాణం కోసం మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పశుసంవర్ధక రంగ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని తెలిపారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా పశువుల కొట్టాలు, వ్యవసాయ అనుబంధ పనులు, నీటి సంరక్షణ పనులు, రైతులకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.పశువుల కొట్టాల నిర్మాణం ద్వారా పశువులకు సురక్షిత వాతావరణం లభించడంతో పాటు పాల ఉత్పత్తి పెరిగి రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన రైతులు మరియు పశుపోషకులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా గ్రామపంచాయతీ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రుబీనా సుల్తాన, వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, మామిండ్ల కవిత శోభన్ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పబ్బతి కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## డ్రగ్స్‌పై అవేర్నెస్

జనగామ, పాలకుర్తి వాణి : జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ ఆధ్వర్యంలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ జనగామలో మాదక ద్రవ్యాలపై పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు ఏ రూపంలోనైనా ఉండవచ్చు ఉదాహరణకు చాక్లెట్స్, ఈ చాక్లెట్స్ ను అపరిచితుల దగ్గర నుంచి తీసుకోరాదు, అలాంటి డ్రగ్ చాక్లెట్ అది మనం వేరే వాళ్ల దగ్గర నుంచి తీసుకున్న, మన దగ్గర ఉంచుకున్న, వేరే వాళ్ళకి ఇచ్చిన నేరమే అని అన్నారు. అలాంటివి ఎవరి దగ్గరైనా ఉన్నవి అని తెలిసిన ఉపాధ్యాయులకు చెప్పండి అని అన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ చర్చ్ కుమార్ రెడ్డి శశితో పాటు జనగామ పోలీస్ సిఐ సత్యనారాయణ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ M రవీంద్ర, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాస్, పి ఎల్ వి జితేంద్ర, బి శేఖర్ పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పాలకుర్తి వాణి, రఘునాథపల్లి :** నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు సూపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 47మంది కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ లబ్ధిదారులకు 47లక్షల 05వేల 452రూపాయల విలువగల చెక్కులను అలాగే 24మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 8లక్షల 32వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదారులకు పంపిణి చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వ పథకం అయిన ప్రభుత్వ పథకం అయిన అర్హులైన నిరుపేద ప్రజలకే అందాలని ఆ దిశగా మన పని తీరు ఉండాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## వివాహ మహోత్సవ వేడుకల్లో...



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** హైదరాబాదులోని K కన్వెన్షన్ జన్వడ లో BRS పార్టీ వ్యవస్థాపక సభ్యులుమాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ Dr.B మాధవి ద్వితీయ పుత్రుడు చిరంజీవి బోయినపల్లి ప్రణయ్ డా,,దుగ్యాల రితిక తో అంగరంగ వైభవంగా జరిగిన వివాహ మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎల్లా రెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు కే.మదన్ మోహన్ రావు,TS GCC మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్ ధరవత్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341